# ఆట వస్తువు

ఆఫీసులో చిన్న రకం అలజడి ప్రారంభమైంది.

ఎందుకు? అప్పుడే ఆఫీసులో కాలుపెడుతున్న ఉద్యోగస్తులు గుంపుగా కూడి మాట్లాడుకుంటున్న సహచరులను సమీపించి అడుగుతున్న మొదటి ప్రశ్న అది. ఎందుకు?

"మన ఆఫీసులో ఫెయిర్ సెక్స్‌కు స్థానం వుందని"


అందరు ఒక్కసారి తలెత్తి చూశారు. పనవాలేసుకుని. ఎవరేమనుకుంటారోన లోచూసుకున్నారు.

ఆమె మెల్లగా లోపలి కెళ్ళింది.

ఆఫీసర్ హాల్లో ఆనటం విన్నారందరు.

ఎవరికి వారు విచిత్రంగా నవ్వుకున్నారు.

కొంత సేపటికి ఆమె బైటికొచ్చింది.



**కోమలా దేవి**

"ఆమె పేరు కాంతాదేవి అట"

"నిన్ననే రావలసింది. రాలేదు, ఇవ్వాళ తప్పక వస్తుంది"

"ఆమె నెవరైన చూశారా"

"ఆ... నే చూశాను..."

"ఎలా వుందోయ్. ఏ డిగ్రీ"

"కంపారిటివ్ డిగ్రీ" విజయవర్ధన్ అన్నాడు.

"ఏడ్చావ్. మొన్న నేను చూస్తే. సూపర్ లేటివ్‌లో వుంది" అప్పుడే వచ్చిన అశోక్ అన్నాడు.

అందరు ఇంతగా అతని వైపు చూశారు. శాస్త్రి గట్టిగా. సీరియస్‌గా అనబట్టి వారందరు అలా చూశారు.

వస్తుందిగా. చూద్దాంలే" వయసు మించుతోన్న ఒక క్లర్క్ అంటూ తన కుర్చీ దగ్గర కెళ్లాడు.

గంట కావటంతో అందరు తమ తమ స్థానాల్ని అలంకరించారేగానీ పని మాత్రం మొదలు పెట్టకుండా ఏదో బిజీగా వున్నట్లు నటిస్తున్నారు.

ఆమె అడుగు పెట్టింది.

ఆఫీసులో పిన్‌డ్రాప్ సైలెన్స్.

చేతిలో కొన్ని కాగితాలు.

సరాసరి తన సీట్‌లో కూర్చుంది.

ఆమెకు. మిగతా వారికి మధ్య పెద్ద బీరువా. వ్వ:

కాంత తెల్లటి చీర కట్టుకున్నది తెల్లటి రవిక వేసుకుని ఒంటి పేట ఫ్యాన్సీ ముత్యాల హారం వేసుకున్నది. పచ్చని పసిమి ఛాయతో ఆమె చూడటానికి అందంగా వుంది.

నుదుట బొట్టులేదు. చేతులకు లావుపాటి ఫ్యాన్సీ ప్లాస్టిక్ గాజు. అది గమనించినవారు

అయ్యో! -అనుకొని వెయ్యి ఆశ్చర్యార్థకాలు పెట్టుకొని. ఏమీ తోచక తికమకపడిపోతున్నారు.

ఆఫీసర్ విశ్వనాథ్‌గారికి ఆమె సెక్రెటరీగా వుంది.

అతను చాల మంచివాడనీ - దొడ్డబుద్ధి గలవాడనీ వినికిడి.

అవుతేనేం. అతను మగ మహారాజు!

ఆ సాయంత్రం - అశోక్ గెలిచాడు. ఆమె అందం సూపర్ లేటివ్ డిగ్రీ దాటినట్లు ఓట్లు ఎక్కువ పడ్డాయి.

ఇండ్లకు బయలుదేరారు.

ఆమె రిక్షా కోసం మెట్లమీద నుంచుంది.

అశోక్ ముందుకొచ్చాడు. అతను అవివాహితుడు. అందగాడు. ఒక సెక్షన్‌కు అధికారి. ఆరువందల జీతం వస్తుంది. మంచి మాటకారి. కలుపుగోరుతనం వుండటంచేత అందరికీ అతనిపైన సదభిప్రాయం వుండటమే కాకుండా - అందరు స్నేహితులైపోయారు. అతని క్వాలిఫికేషన్స్ కాంతకు నచ్చిపోతాయి. కానీ...

"రిక్షా కోసం కనిపెట్టుకుంటే చాలఆలస్యమైపోతుంది. బస్‌స్టాప్ ఇంకొద్ది దూరంలో వుంది. చూపిస్తాను రండి''

ఆమె కృతజ్ఞతతో చూచి "థాంక్యూ' అంటూ అతన్ననుసరించింది. విజయవర్ధన్ దూరంనించి చూసి తన దారి తాను వెళ్ళిపోయాడు.

మరుసటిరోజు ఆమెనుగూర్చి తెలిసిన వివరాలన్నీ సహచరులకు చెప్పాడు...ఆమెకు పెళ్ళికాలేదు. ఇల్లు హిమయత్‌నగర్‌లో వుంది. తల్లి. ఒక తమ్ముడు తప్ప ఇంకెవరు లేరు. బి. ఏ చదివింది - ఇక్కడికి క్రొత్తగా వచ్చారు. ఆమె మీద ఆధారపడి వున్నారు. కొద్దిగా పొలం కృష్ణా జిల్లాలో వుందట.

"బాగుందండీ రిపోర్ట్...అయితే..." ఒకతను మాటలు నాన్చాడు.

"అయితే...మీ అభిప్రాయమేమిటి?......

పక్కున నవ్వి వెళ్ళిపోయాడు అశోక్.

కాఫీ టైమ్‌లో ఆమెను రమ్మన్నారు. కాంత ఏదో చెప్పుకుని తప్పుకుంది.

రెండవరోజు మరొకగ్రూప్ ఆహ్వానించింది. ఆమె ఎలాగో జారుకుంది. వీళ్ళందరికీ కష్టంగా వుంది.

కాంతకు తోచదు. అర్థం కాని - తనకు క్రొత్తగా వున్నవి ఎవరినైనా అడిగి తెలుసుకునేందుకు భయం. తనకన్నీ అపరిచితమైన పనులే. ఏంచెయ్యాలి. రెండురోజులు ధైర్యంగా బాస్‌ను అడిగింది.

ఆయన చిరునవ్వుతో బోధపర్చి పంపేరు.

మరి సతతం అలా జరుగుతుందా?

కాంతకు రాను రాను అనుమానాలెక్కువైపోతున్నాయి.

వారం రోజులకు తనకు చాలా కష్టమనిపించింది.


"గృహోన్ముఖి"
చిత్రం: వారణాసి రామమూర్తి

ఒక్కతే కూచుని కాఫీ త్రాగుతోంది. ఎవరో ఒకామె తనముందు ఖాళీసీట్‌లో కూచుంది. మాట మాటా మాట్లాడుకున్నారు.

"ఓ - మీరు కాంతాదేవిగారేనా?... మావారు స్టోర్‌కీపర్‌గా వున్నారు... ఆ...మీ ఆఫీస్‌లోనే. నేడు లక్ష్మీకాంత్ మీరు వచ్చినట్లు చెప్పారు..."

కాంత ఆమెతో మాట్లాడిన ఆ కొద్దిసేపట్లో ఆత్మీయురాల్ని చూసినట్లు ఫీల్ అయింది. ఆమె కాంతను చిన్నచూపు చూస్తూ - చిరాకువాదిగా మాట్లాడలేదు. పురుషుల మధ్యలో పనిచేస్తున్న "మామూలు" రకం అమ్మాయి అనిపించేట్లు పలుకరించలేదు. కాంత విషయం అన్నీ తెలిసినట్లు మాట్లాడుతుంటే ఆమెకు ఆశ్చర్యంవేసింది.

"బజారునుంచి వస్తున్నాను. మా వారు వస్తుండాలి. ఇక్కడ కలుసుకుందా మనుకున్నాము' అంతలోకి లక్ష్మీకాంత్ రానేవచ్చాడు.

పరస్పర పరిచయాలయ్యాక ఆమె కాంతను ఆహ్వానిస్తూ అంది.

"ఈ ఆదివారం తప్పక మాయింటికిరావాలి. ...మీ అన్నయ్యగారు నేను కలిసి ఆహ్వానిస్తున్నాము."

కాంతకు ఏంచేయాలో తోచలేదు? అంగీకరిస్తూ తలాడించింది. వాళ్ళ స్నేహం అవిధంగా అభివృద్ధి చెందింది.

"...పిచ్చిదానా - నేనూ నీలాగే మడికట్టుకుని కూచున్నాననుకో? కాపీపీక్కూరుకుంటారా? వాళ్ళకు నచ్చినట్లు మనం మసలకపోతే మువ్వురిప్పలు పెడ్తారు... ఎలా వుండాలంటే ..." కాంత చెవులో మంత్రోపదేశం చేసింది స్వర్ణలత.

కాంతకు ఆ మంత్రాన్ని జీర్ణించుకోవటం కష్టమనిపించింది. ఇబ్బందిపడిపోతూ చూచింది.

నిప్పుకు దగ్గరగా వెళ్తే వెచ్చగ హాయిగా వుంటుంది. ముట్టుకుంటే కాలిపోతుంది "కాంత భుజం చుట్టూ చేయివేసి నవ్విందామె.

మరునటి రోజు లక్ష్మీకాంత్ మెల్లగా కాంత దగ్గరకెళ్ళాడు.

"ఏమ్మా - వస్తావా కాఫీ తీసుకుందాం"

మారు మాట్లాడకుండా అతనివెంట వెళ్ళింది.

ఆ గంట సరదాగా గడిచింది. మరి నలుగురు ప్రోగయ్యారు.

కాంతకు కాఫీఖర్చు పడలేదు.

రోజుకొకరు ఆమె నాహ్వానిస్తున్నారు. రెండు రోజులు చూచి మూడవరోజు తనబిల్లు తానే చెల్లించింది.

కాంతకు పని సాఫీగా నడుస్తోంది.

తనపని చురుకుగా సాగుతోంది.

అందరికంటె ఎక్కువ అశోక్ ఆమె వెంట అగుపిస్తున్నాడు. వారిద్దరిని చూడగానే మిగతావారు అరవంతంగ మందహాసం చేస్తారు?

ఆ వేళ సాయంత్రం రాంమోహన్ ఆమె దగ్గరకొచ్చాడు.

"కాంతగారూ. ఈవేళ నాతో బజారుకు రాగలరా?"

"ఎందుకు?"

"మా ఆవిడ పుట్టినదినం రేపు. మంచిచీర కొనాలని. కానీ నాకు సమంగా బేరమాడటం రాదు. గుడ్డ నాణ్యాన్ని ఎన్నిక చేయలేను"

"అరె. నాకూ తెలీదు. ఈ ఊరు క్రొత్త. సిటీలలో మోసాలెక్కువ కదా! బాగా ఎరిగున్నవారిని తీసుకెళ్తే!"

"ఆ భయం అక్కర్లేదు. మాకు తెలిసిన దుకాణమేనండీ. బెస్ట్. చీర సెలెక్ట్ చేయాలి. అంతే!"

"మీ ఆవిడకు నచ్చకపోతే నన్ను తిట్టుకుంటారు.

"మీరు సెలెక్ట్ చేశారని ఆమెకెవరు చెప్తారు? నేనేస్వయంగా సెలెక్ట్ చేసినట్లు ఇస్తాను... ప్లీజ్..."

కాంత అతనికేసి వింతగా చూచింది. సరేనంది. అతడు అమితానందంతో వెళ్ళిపోయాడు.

కాంత ఇల్లుజేరేసరికి దీపాల వేళైంది.

"ఏమ్మా. కాంతా?" అని తల్లి పలుకరించింది.

ఉన్నమాటచెప్పి అలసిపోయిన గుర్తుగా కుర్చీలో చేరబడింది. "ఏమిటోనమ్మా. అందరితో కలిసిమెలిసి తిరిగానా. పని సులభము —

అప్పుడప్పుడే అడుక్కుంటారు. మీకూ నాకూ ఏమీ సంబంధం లేదనుకుంటే ఆ పని చేయలేము. ఎక్కడికక్కడ పనికరాకుండాపోతుంది... మొన్న చూడు. వాడికి మెడిసిన్ పుస్తకాలు కావాలంటే సెకండ్‌హాండ్‌వి తక్కువ ధరకు తెచ్చిచ్చారు."

"ఏమో తల్లీ- నీ ఇష్టం కానీ జాగ్రత్త..."

ఆ "జాగ్రత్త" లో కొన్ని వందల పుస్తకాలు చదువుగలదామె.

ఇది మామూలైపోయింది. "పాప పుట్టిన దినం. అవీ. చెల్లిపుట్టినదినం" అని షాపింగ్‌కు తిప్పుకున్నారు.

కాంతకు, ఇల్లా తిరగటం అలవాటైపోయింది.

ఆరోజు పార్టీ అయింది. ఆలస్యమైపోయింది. కాంత ఇంటి కెళ్ళటానికి బస్‌స్టాప్‌దగ్గరకు గబగబ వెళ్తోంది.

"మిస్ కాంతాదేవీ ఎవరో మెల్లిగా పిల్చారు. ఆమె వెనక్కు తిరిగింది.

విజయ్ నుంచుని వున్నారు. "చాల ఆలస్యమైంది ఈ రూటు బస్సుకు ఆక్సిడెంట్ అయింది. ఇంకో అరగంటకుగాని రాదట. నడిచివెళ్దామా"

"చాలదూరం కాదో. రిక్షాతీసుకుంటాను"

"అక్కర్లేదు. అడ్డదారినవెళ్తే దగ్గరైపోతుంది. ఇదొకరకం మనుష్యులు. అనుకుందామె.

ఇద్దరు నడక ప్రారంభించారు. ఏవో కబుర్లు చెప్పుకుంటూ వెళ్తున్నారు. "మిమ్మల్ని పికారుకు తీసుకెళ్ళాలనుకున్నాను. ఎందుకో మానుకున్నారు"

"దేనికి"

అతను మాటాడలేదు. ఆమెకూడా ఆ విషయాన్ని ప్రస్తావించలేదు.

ఇల్లు చేరేసరికి ఎనిమిది గంటలైంది.

విజయ్ గుమ్మం దగ్గర ఆగిపోయాడు కాని వెళ్ళిపోయే ప్రయత్నం చేయలేదు.

"లోపలికి రండి" ఆహ్వానించిందామె.

అతను కాసేపు కూచుని తల్లిని ఆమె తమ్ముడిని పలకరించి వెళ్ళిపోయాడు.

"మంచివాడిలావున్నాడే కాంతా" అందామె.

"ఆ ... మంచివాడే ... నడిపించుకొచ్చాడు ... ఒద్దుబాబు రిక్షా ఎక్కుతానన్నా విడిచాడు కాదు ... ష్" అంటూ ఈజీచెయిర్‌లో పడుకుంది.

తన బిడ్డ కెంత కష్టం వచ్చి పడిందనుకుంది మనసులోనే మథనపడిందామె.

రామారావు మిగతవాళ్ళు జారుకున్నారు.

ఒక్క అశోక్ ఆమెను వెన్నంటి తిరుగుతున్నాడు.

"మిస్ కాంతా - మంచి ఇంగ్లీష్ పిక్చర్ వచ్చింది - రేపు మ్యాట్నీకి వెళ్దాము."

కాంత కిష్టం లేదు. లేడీ ఫ్రెండ్స్‌తో — లేక భర్తతో వెళ్ళి ఇంగ్లీష్ సినిమాలు చూడవచ్చు గాని - పరాయివాడితో వెళ్ళి చూడడం ఆమెకు సుతరామూ ఇష్టంలేదు.

"నాకు మ్యాట్నీ చూస్తే తలనొప్పి వేస్తుంది. నేను రాలేను"

"అరె - మరీ మంచిది- నైట్ షో కెళ్దాం"

"వద్దండీ - చాల ఆలస్యమైపోతుంది - రాత్రి వెళ్ళటం కష్టం - మీరు వచ్చి దింపెట్టినా మీకాలస్యమైపోతుంది"

"నాకేం కష్టంలేదు. సరదాగా వెళ్దాం"

అశోక్ తను కెన్నో డ్రాఫ్ట్లు రాసిస్తుంటాడు మరి - అందుకని ఇంత చొరవ తీసుకొని అడుగుతున్నాడు.

ఆసారి సినిమా చూశాక చెరొక రిక్షా చేసుకున్నారు.



"తల్లి - బిడ్డ"

చిత్రం : యనమల బాలయ్య

రెండవ సారి సినిమానించి బయిటికి రాగానే ఒక్క రిక్షా బేరం చేశాడు. కాంత గాభరాగా చూస్తోంది.

ఒక వేళ తను మళ్ళీ బేరంచేసుకుంటాడేమో ననుకుంది.

అశోక్ ఆ ప్రయత్నం ఏమీ చేయలేదు.

ఆమె ఎక్కి కూర్చున్న తర్వాత ఎక్కబోయాడు-

"అశోక్‌గారూ. ఇది భారతదేశం- దయ చేసి మరొక రిక్షా తీసుకోండి" జాలిగా అంది.

అశోక్ నవ్వేడు. "అరే . మీకూ ఈ నేరో మైండెడ్‌నెస్ పోలేదన్నమాట" అంటూ వేరే రిక్షా ఎక్కాడు.

ఆ నవ్వులోని అంతరార్థం గ్రహించటానికి కాంత కెక్కువసేపు పట్టలేదు-

కానీ ... కొన్నాళ్ళకు కాంత పూర్తిగా మారిపోయింది.

పదిమందిలో నవ్వుతూ. మాట్లాడుతూ సర్దాగా తిరుగుతోంది. నయనద్వయం కాంతి పుంజాలయ్యాయి. ముఖంలో అపూర్వమైన ఆనందం పుట్టి పడ్తోంది. హృదయం తృప్తితో పరిపూర్ణతచెందింది- కారణం అశోక్ తనపై వేరే అభిప్రాయం కల్గి వున్నాడు. అది కేవలం స్నేహం కాదు. స్నేహానికి మించినది- అతడు ప్రేమిస్తున్నాడు- కానీ...

ఆమె గ్రహించింది.

అతని నోటినించి ఆ మాట వినేవరకు కాస్త హద్దులో వుండాలని మితిమీరి వ్యవహరించరాదని తెలుసుకుంది.

సంధ్యవేళ దాటింది-

బస్ దిగి గబగబ నడుస్తోంది. ఇల్లు మూడు ఫర్లాంగుల దూరంలో వుంటుంది.

పేవ్‌మెంట్ మీద తలొంచుకుని వెళ్తోంది. టప్ టప్ టప్‌మంటూ స్కూటర్ ఆమె ప్రక్కగా ఆగింది.

తృళ్ళిపడి చూచింది - అశోక్ స్కూటర్‌మీద కూచుని చిరునవ్వులు చిందిస్తున్నాడు - ఆమె హృదయంలో ఆనందం పురివిప్పి నాట్యమాడింది.

"కాంతా-వెనకాతల ఎక్కు-ఇంకా మీ ఇల్లు చాలాదూరం వుందికదూ"

"పరవాలేదు- ఇలావెళ్తాను.మీరు వెళ్ళండి" అంటూ నడక సాగించింది.

ఈ వీధంతా తనకు బాగా తెలుసు. ఎవరైనా చూస్తే అన్న సంకోచంతో ఆమె ముందడుగు వేసింది.

"సిల్లీ గర్ల్" అంటూ స్కూటర్ను ఆమె ప్రక్కగా రానిచ్చాడు.

"నిన్నిలా వదలి వెళ్ళటానికి మనసొప్పటం లేదు - ఎక్కు కాంతా"

మిస్. కాంతాదేవీ- అనటం నెలరోజులైంది.

కాంతాదేవి కాస్త కాంతా అయింది.

ఆమె తటపటాయిస్తూ నుంచున్నది.

"ఇలా ఎక్కటం అసభ్యంగా వుంటుందేమో"

"మై గాడ్- నువ్వు పల్లెటూరులో వుండవలసిన దానవు- ఎక్కు-కాంతా- గొడవచేయకు"

కాంత ఎక్కింది. అతన్ని తాకకుండా సీట్‌ను గట్టిగా పట్టుకుంది. స్కూటర్ రయ్-న గాల్ని దూసుకుంటూ సాగిపోయింది. ఆమె అనుకున్నట్లు రెండు ఫర్లాంగులలో ఇల్లు చేరలేదు- ప్రక్కరోడ్డెక్కి తిన్నగా మెయిన్‌రోడ్డెక్కాడు. ఇది గ్రహించి ఆమె వారించబోయింది గానీ అశోక్ వినిపించుకోలేదు. దాదాపు గంటసేపు షికారుకొట్టి తిన్నగా ఇంటికి కాస్తదూరంలో ఆపేడు.

గాభరాగా దిగింది- ఆమెకు ఏమనాలో కూడా తోచలేదు.

అతను ఇంటిదాకా రానందుకు దిగులు పడింది.

"ఇంత సేపు తిరిగాము- లోపలికి రాకూడదూ?"

"అలస్యమైపోయింది. మరొకసారి వస్తానులే కాంతా" అంటూనే స్కూటర్ త్రిప్పుకున్నాడు.

తల్లి కూతుర్ని ఏమీ అడగలేదు.

మరుసటిరోజు స్వర్ణలత. లక్ష్మీకాంత్ వాళ్ళింటికొచ్చారు.

మాటా మాటా మాట్లాడుతూ స్వర్ణ మెల్లిగా కదిలించింది.

"అత్తయ్యా - మన కాంత వాళ్ళాఫీసులో అశోక్‌వర్ధన్ అనే అతను పనిచేస్తున్నారు. వారికి కాంత అంటే ఒక విధమైన అభిప్రాయం వుంది. మన వాళ్ళే మీకేం అభ్యంతరంలేదను కుంటాను" అమె చెవులారా అశోక్‌ను గురించి విన్నది.

"నాయనా - లక్ష్మీ - నువ్వే దీన్ని ఖాయం చెయ్యి - ఎలాగో మేము సర్దుకుంటాము. పెళ్ళి కాని పిల్ల అంత చనువుగా తిరుగుతుంటే మీ రంతా వూరికే చూస్తూ కూచుంటారా?"

లక్ష్మీకాంత్ చెంపలు పట్టుకుని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు ... "స్వర్ణా ... కాంత అభిప్రాయం ఎలా వుందో.

అమె నవ్వింది. "అతనితో అంత చనువుగ తిరుగుతోందే - ఇక దీన్ని ప్రేమ అనక ఏమంటారు?"

లక్ష్మీకాంత్ - తప్పే - అన్నట్టు చూశాడు.

"చూస్తాను లెండి పిన్నీ - మీరేం కంగారు పడొద్దు"

"ఇంతదాకా వచ్చాక కంగారు కాక మరేమిటి నాయనా - ?"

అప్పుడే విజయ్ లోపలికొచ్చాడు.

"ఏమిటి బాబూ విశేషం - క్షేమమా?" పలకరించిందామె.

"క్షేమమేనండీ - కాంతగారు సర్కస్ చూడటానికెళ్ళారు. మీకు చెప్పమన్నారు"

"ఎవరెవరు వెళ్ళారేమిటీ"

"అశోక్ గాను మరికొందరు స్నేహితులతో వెళ్ళారు"

"బాబూ ఇంకా ఆడాఫీసున్నారా?"

"ఉన్నారండి - అంతా కలిసే వెళ్ళారు."

అందరు కాసేపు కూచుని వెళ్ళిపోయారు.

ఇల్లు చేరగానే స్వర్ణ - లక్ష్మీకాంత్ నిశ్చయించారు. రేపే ఈ విషయం తేల్చి వేయాలని.

మరుసటి రోజు ఆఫీసుకు వెళ్ళగానే తెలిసిన సంగతి - ఒక నెల రోజులు సెలవు పెట్టి అశోక్ ఎక్కడికో వెళ్ళినట్లు - విజయ్‌కు ప్రమోషన్ వచ్చి విశాఖపట్నం వేసినట్లు. విజయ్‌ను అభినందించి చాలా సంతోషించాడు లక్ష్మీకాంత్.

"అన్నట్లు - అశోక్ చెప్పి చెయ్యకుండా ఎక్కడికి వెళ్ళినట్లు?"

"వెళ్ళలేదు - ఈ సాయంత్రం ఇంటి కెళ్తున్నాడట"

"ఓ ..." అని మౌనం దాల్చాడు.

ఏదో స్ఫురించగానే చటుక్కున లేచి సెలవు చీటి రాసి బయలు దేరాడు. వెళ్తూ వెళ్తూ కాంతను గమనించాడు, ఆమె సీరియస్‌గా ఏదో రాస్తూ కూచుంది, ఆమెను పలకరించకుండానే వెళ్ళాడు.

తలుపు తట్టి నుంచున్నాడు లక్ష్మీకాంత్.


అశోక్ సామాను సర్దుకుంటూ తలుపు తెరచి వచ్చిన వ్యక్తిని చూచి విభ్రాంతపోయాడు.

"హల్లో - లక్ష్మీకాంత్ - ఇలా వచ్చారు - రండి - రండి కుర్చీ చూపాడు.

"ఎక్కడికో ప్రయాణమౌతున్నట్టున్నారు?" అడుగుతున్నాడతను.

"ఆ ... సత్వరం రమ్మని నాన్నగారు వైర్ ఇచ్చారు, తెల్లవారి అందింది ... ఇక వెంటనే బయలు దేరాలిగా మరి"

"ఏదైనా మంచి ఉద్యోగమా?"



"అలంకరణ"

చిత్రం : యసల బాలయ్య

"లేదనుకుంటాను - నాకేం అర్థం కావటం లేదు ... ఎందుకు రమ్మన్నారో"

ఏదో మాట్లాడుకుంటున్నారు. ఉన్నట్లుండి అశోక్ అడిగాడు.

"ఆఫీసుకు సెలవు పెట్టి వచ్చారు. నాతో అంత అర్జెంట్ పనుందా?"

"ఆ ... మీరు వెళ్తున్నట్లు తెలిసింది ... రాత్రి కాంత అమ్మగార్ని కలిశాము కాంత విషయంలో ఆమె ఆందోళన చెందుతున్నారు"

"ఎందుకు? ఆమె కెందుకంత ఆరాటం?"

"ఎందుకంటారేమిటి అశోక్. ఆమె కూతురుతో మీరు తిరుగుతున్నారు కదా. ఆ మాత్రం ఆడకు దాని అంతరార్థమేమిటో తెలుసుకోవాలని వుండదా!"

"మీరేమిటంటున్నారు - అంతరార్థం ఏముంది - ఏమీ లేదు" విస్మయంగా అన్నాడు.

"అశోక్‌గారు. మీ రనేదేమిటి. హాస్యానికిది సమయం కాదు. కాంతను త్వరగా పెళ్ళిచేసుకోమని. ఆమె తరఫున అడగడానికి"

అశోక్ చటుక్కున లేచినుంచున్నాడు.

"ఆగండి ముందు ఒక్కమాట చెప్పనీయండి ...కాంతపట్ల అటువంటి అభిప్రాయం నాకు లేదు."

"ఏమిటీ-కాంతను మీరు ప్రేమించటంలేదూ? అశోక్ ఎగతాళిగ నవ్వేసు. లక్ష్మీకాంత్‌కు మాటలు పడిపోయినయ్.

"కాంతను నేను ప్రేమించటమా! ఎలాంటి ప్రశ్న వేశారు! అతడు పగలబడి నవ్వేడు - ఆ నవ్వు వికృతంగా ధ్వనించింది

"ఇది ఉట్టి పుకారుకాదు. అశోక్-స్వయంగా కాంత మా ఆవిడతో అన్నది..."

"నాకు తెలుసు. అటువంటి ఆమె ఎన్నిటికైనా తగునని" సీరియస్‌గా అన్నాడతను.

"మాటలు జాగ్రత్తగా రానివ్వండి ఒక స్త్రీని గూర్చి అంత చులకనచేసి మాట్లాడటం తగదు. ఐతే... మీరు కాంతను ప్రేమించటం లేదూ?"

"లేదు. ఎప్పటికీ లేదు" సిగరెట్ వెలిగించి నాని దెస తదేకంగా చూశాడు.

"ఐతే ఆమెతో ఎందుకు తిరిగారు? ఆమె ఇష్టంలేకపోయినా బలవంతంగా సినిమాలకెందుకు తీసుకెళ్ళారు. వద్దనకొంది టికెట్స్ ఎప్పుడు మీరే ఎందుకు కొన్నారు. రిక్షాలో అమ్మె పక్కలో కూర్చోవాలని ఎందుకు తహతహ లాడారు? టీ టైమ్‌లో - ఆమెను విడవకుండా ఇన్ని నెలలెందుకు వెన్నంటి తిరిగారు? వాళ్ళ రూట్లో బస్సు రానప్పుడు ఆమెను స్కూటర్ మీద తీసుకెళ్ళానని మీ వాళ్ళ దగ్గర పందెం ఎందుకు వేశారు - ఆమె వద్దన కొంది స్కూటర్ మీద కూర్చోబెట్టుకుని ఎందుకు వూరంతా త్రిప్పారు? ఆమె పై ప్రేమ లేకపోతే ఇలా ఎందుకు చేశారు?" సూటిగ అతనికేసి చూశాడు.

"ఎందుకు చేశామా? నేనెందుకు చేశాను? ఆమె తోటి పల సుముఖంగా వుందని నాకు తెలుసు. ఒక్క సారైన ఖచ్చితంగా నాతో - మీతో రాను - అని చెప్పలేదు." పిడికిలు విరిచి చేయి తిప్పాడు.

"అమె మీతో కచ్చితంగా చెప్పలేదని కదూ అంటున్నారు? మీరు తనను ప్రేమిస్తున్నారని - కటువుగా మాట్లాడితే మీకు కోపం వస్తుందని భయపడింది, అది సహజమే కదా ... మీది నిజమైన ప్రేమ అయివుంటే ఆమె నిరాకరిస్తే ఎంతగానో బాధపడి వుండరు. మీ ప్రవర్తనకు ప్రేమకు సంబంధం లేదని ఆమెకేం తెలుసు? ... పోనీయండి - ఇంత వరకు వచ్చిన తర్వాత మరొక్కటి అడుగుతున్నాను - కాంతను చేసుకోటానికి మీకభ్యంతరం ఏమిటి?"

అతను భృకుటీకరించి వింతగా చూశాడు.

"ఏమిటి కాంతను నేను చేసుకోవటమా?" ఎంతో విడ్డూరమైనట్లు అన్నాడు.

"ఏం.ఎందుకు పెళ్ళాడరాదు. మీరే కదూ ఆమె అందం సూపర్ లేటివ్ డిగ్రీ దాటుతుందన్నారు? ఆమె విషయం మీకు తెలిసినంతగా మాకెవ్వరికి తెలియదే-పైగా ఆమెని ఏదో వేర్రి

# ఆటవస్తువు

కలంకూడా కాదు. అన్నింటికీ తగినది...పైగా మీ ఇద్దరు వివాహం చేసుకోబోతున్నారని అందరికీ తెలుసు"

"ఎలా అనుకుంటారు మీరు? నేనెప్పుడు ఎవ్వరిదగ్గర అనలేదే" అతడు విసుక్కున్నాడు.

"అంతేకాదు-మాదెంతో ఉన్నత కుటుంబం-వంశ మర్యాదకు ప్రాధాన్యత ఇస్తారు మా వాళ్ళు. (బతుకుదెరువు లేక మగవాళ్ళమధ్య ఉద్యోగంచేస్తూ-వాళ్ళతో తిరిగేకాంత...వాళ్ళకు సరదా తీర్చటానికి-సంతోషింప జేయటానికి తాపత్రయపడే కాంత నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వని ఆమెను పెళ్ళాడటం కలలో మాట".

లక్ష్మీకాంత్ నోటమాట రాక విస్తుపోయి చూస్తున్నాడు. అతి ప్రయాసతో ఉద్రేకాన్ని అణచుకొని మెల్లగా అన్నాడు.

"ఐతే మిస్టర్-తెలిక అడుగుతున్నాను-ఆమె నిలా తయారుచేసింది మీరు కాదూ? తనపాటికి తనుంటే పూరుకున్నారా? ఫ్యాలు గటి ఆహ్వానాలు జారీ చేసేవారే? రానంటే బలవంతం చేసే వారే?పోనీ-ఇది అర్థం కాలేదు చెప్పండి— అంటే అయిష్టంగా ఏదో అని తప్పుకున్నారే. అన్నీ తప్పులు జెప్పి పంపేవారే-మొన్నటి నెలలో ఆమెను కంటికి నిద్ర రాకుండా జేశారే-సరిగా చేయకపోతే ఈ ఉద్యోగంకూడా ఊడిపోతే తమ గతేం కావని ఆమె ఎంతగా విచారించి ఆందోళన చెందివున్నది ఆలోచించారా? ఈ కాలం ఉద్యోగాలు దొరకని క్లిష్ట పరిస్థితుల్లో ఆమెను ఆమె పాటికి వదల్లేదే! మీరు దారుకాచి ఆమెను సినిమాలకు-సర్కస్‌లకు-డ్రామాలకు-హోటళ్ళకు లాక్కుపోయారే.ఆమెనలా నిస్సహాయురాలినిగా జేసింది మీరు కాదూ? నేను రానంటే పల్లెటూరి బైతు-అన్నది మీరు కాదూ మీరే ఆమెలా మార్చి చివరికి నైతిక విలువల్లో దిగజారిపోయినట్లు ఎంత అసహ్యంగా మాట్లాడుతున్నారు?" అతడు నుదురు చేతి రుమాలుతో ఒత్తుకున్నాడు.

"కాంత...ఆమె మీ వలలో పడలేదు...తన పవిత్రతను-తన గౌరవాన్ని కాపాడుకుంది... ఆమె మోసపోయి సర్వనాశనమైపోలేదు" వస్తాను...అంటూ వెళ్ళిపోయాడు.

"చిల్లర మల్లరగా తిరిగేపిల్లను నేను పెళ్ళాడాలట..."స్వగతంగా అనుకుని నవ్వుకున్నాడు.

కబురుభర ద్వారా విన్న స్వర్ణలత వున్నపళంగా కాంతా వాళ్ళింటి కెళ్ళింది. ఆమెకేం చెప్పాలో ఎలా చెప్పాలో - అగమ్య గోచరమైపోయింది. బారభరిత హృదయంతో కూర్చున్న స్వర్ణవైపు విస్మయంగా చూసిందామె.

"ఏమైందమ్మా - మా కాంత సంగతేనా?"

"ఔను అత్తయ్యా. అతడికట... మరే..."

ఆమె రెండు చేతులు గుండెలమీద పెట్టుకొని కళ్ళు గట్టిగా మూసుకుంది.

"తెలుసమ్మా ... అతగాడు ... తప్పుకున్నాడు ... అంతేగా ..."

"అంతే నత్తయ్యగారూ- మీ అమ్మాయి చెడామడా తిట్టి వచ్చారు. ఏం లాభం ... కాంతకి కబురెలా చెప్పాలో నాకు అర్థంకావటంలేదు..."

"ఏం చెయ్యను తల్లీ- అంటీ అంటనట్లుంటే అందరూ స్ట్రయిక్ చేశారు. కలిసిమెలిసివుంటే ఇలా చేస్తారు.... ఆమె నల్గురాళ్ళు తేవాలి. ఈ సంసారం గడవాలి-ఏం చెయ్యను స్వర్ణా... ఆమె కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. "అమ్మా-అతనితో బజారెళ్ళాను. అతనితో దుకాణానికెళ్ళాను. ఫలానా వాడితో వెళ్ళలేదని నాకు ఫైల్సు సమయానికి కందివ్వలేదు. అలాగైతే ఆఫీసర్ చీవాట్లు వేస్తాడని...ఆయనతో సినిమాకెళ్ళాను. నన్నుజూస్తే చనిపోయిన చెల్లి గుర్తొస్తుందట. ఏంచెయ్యనమ్మా. అని రోజూ నా తల్లి



అజంతా చిత్రం

ఇరుకుల కుమారస్వామి, కొత్తఢిల్లీ

మొత్తుకునేది. వేరేఎక్కడైనా దొరికి తేవాగుంటుందనిచూస్తూ నేవున్నాగదా? ...ఒక్కసారిరెండొందలు ఆదాయం పోతే మే మే మైపోవాలి? ...

"జాగ్రత్తతల్లీ-అనేదాన్ని-పాపిష్టిదాన్ని బిడ్డను ముప్పుతిప్పలు బెట్టాను. ఆమె హృదయ విదారకంగా రోదిస్తుంది... " కాంతకు పెళ్ళవుతుందా స్వర్ణా?" అని పదిసార్లు ప్రశ్నించి శోకమూర్తి అయింది.

"నువ్వే చెప్పు... నేను చెప్పలేను"

స్వర్ణ రిక్షా వేసుకుని వెళ్ళేసరికి లంచ్ టైం అయింది.

కాంత-స్వర్ణనుచూచి ఆశ్చర్యంతో వచ్చింది.

"కాఫీ ఇక్కడ తీసుకో వద్దు. ఆ హోటల్ కెళ్దాం పద"

కాంత మారుపలక్కుండా స్వర్ణను అనుసరించింది.

కాఫీ చప్పరిస్తూ అంది "అశోక్ సెలవుపెట్టి వెళ్ళాడట. తెలుసా కాంతా?"

"ఊ... టెలిగ్రాం వచ్చిందట"

"నీతో చెప్పివెళ్ళాడా?"

"లేదు..."

"ఎందుకని? ... తెలుసా?"

"తెలీదు- బహుశః వెళ్ళకముందు రావచ్చు"

"ఆ నమ్మకం నీకుందా?"

కాంత చటుక్కున కప్పు సాసర్లో పెట్టింది. స్వర్ణ కళ్ళలోకి తరచితరచి చూచింది— ఆమె పెదిమలు స్వల్పంగా కంపించాయి. "స్వర్ణా. ఏమిటి నువ్వంటున్నది? ... నీకా అనుమానం ఎందుకొచ్చింది? చెప్పు...ఇలా రావటంలో అంతరార్థం-ఆతృతతో ప్రశ్నించింది.

స్వర్ణ తటపటాయిస్తూ కళ్ళు తప్పించేసింది.

"చెప్పు-స్వర్ణా-ఏమైంది?"

"అతగాడు-ఇంటి కెళ్తున్నాడు-నిన్ను నిన్ను వివాహం చేసుకునే ఉద్దేశం అతడికి లేదట"

స్వర్ణ ఖాళీ కప్పుకేసి చూస్తుండిపోయింది.

ఇంకెవరి ద్వారానైన వింటే కాంత నమ్మేదికాదు గానీ - స్వర్ణ తన ప్రాణస్నేహితురాలు చెబుతుంటే నమ్మకుండా వుండలేకపోయింది.

ఆమె ముఖం వివర్ణమైంది. గుండె దడదడలాడింది... అవుతే...తనొక ఆటవస్తువన్నమాట-ఆ మాట తలంచుకొగానే ఆమెకు దుఃఖం పొర్లి వచ్చింది.

గాద్గదికంగా అంది "నీకెలా తెలుసు?"

స్వర్ణ వారిద్దరికి జరిగిన సంభాషణను విశదీకరించింది.

"పోనీ-ఆమెను వివాహం జేసుకోటానికి మీ అభ్యంతరం ఏమిటంటే-ఏదేదో వాగాడట— మహానుభావుడు-ఛీ-ఛీ వాడిని నమ్ముకుని మోసపోయావు నీవు"

కాంత హృదయం ఘనీభవించినట్లు అచేతనంగా వుండిపోయింది.

"పద. సెలవుచీటి రాయి. ఇంటికెళ్దాం" స్వర్ణ కాంతను లేపింది.

యాంత్రికంగ నడిచి వెళ్ళింది. కొంత సేపటికి బైటికొచ్చింది.

ఆమె ముఖం పాలిపోయి కళావిహీనంగా వుంది.

ఇంటిదగ్గర విడిచిపెట్టి స్వర్ణ వెళ్ళిపోయింది.

కాంత ఈహటాత్సంఘటనకుతట్టుకోలేక విలవిల్లాడిపోయింది.

ఇల్లు చేరేవరకు అతి ప్రయాసతో నిల్రదొక్కుకున్నది-ఇంట్లో అడుగు పెట్టగానే ఆమె అవమానభారంతో కృంగిపోయింది. దుఃఖం అవధులు దాటింది. తల్లి నిస్సహాయంగ చూస్తూ దూర దూరంగావుంటోంది. ఆమెహృదయంలో నిబడబాగ్ని కూతురు గ్రహించ రాదని తప్పుకు తిరిగిందామె.

కాలేజీనించి వచ్చిన తమ్ముడు ఇద్దరినీ చూసి నిస్తుపోయాడు.

తల్లి రహస్యంగా చెప్పింది - కబురువిన్న అతడి హృదయంలో తుఫాను చెలరేగింది...

"వాడి నేం జేస్తే పాపం ?" పళ్ళు పటపట లాడించాడు.

"ఊరుకోరా నాయనా-నీ పుణ్యం వుంటుంది. అసలే అక్కయ్య అలమటించిపోతోంది...దాని దుఃఖం చెప్పలేను మోపపోయిందిరా నాయనా. మోపపోయింది ఆమె భార భరిత హృదయంతో బిగ్గరగా ఏడవలేక కన్నీరు మాటి మాటికి ఒత్తుకుంటున్నది.

కాంత భవిష్యత్తు ఎలా వుంటుందో-అని ఆమె భయపడిపోతోంది.

ఆ రాత్రి అందరికీ నిద్ర కరువైంది.

మరుసటిరోజు అఫీస్‌లో గొడవ గొడవగా వుంది. రక రకాలుగా చెప్పుకుంటున్నారు.

"అశోక్ సెలవు పెట్టాడా - కాంత రిజైన్ చేసింది. అంతరార్థం?"

"అశోక్‌కు ఆమెను వివాహం జేసుకోలవాన్న కాంక్ష ఎప్పటికీ లేదు. నాకు బాగా తెలుసు..." - కొందరు ఆశ్చర్యంతో చూస్తున్నారు.

"బానోయ్ మీకు బాగానే తెలుసు... ఐతే ఒక చక్కనిచుక్కను ఆటవస్తువులా- ఆడుకుని వదలివేయటంలోనే మీ పంగతేమిటో తెల్సుకోవచ్చు" నిరసిస్తూ అన్నాడొకతను...

"చక్కగా వెంటేసుకుని తిరగటానికి బాగా పనికొచ్చింది. తోడు తీసుకెళ్ళటం. పదరదాగా పదిమందిలో అగుపించటం. ఎంత హోదా— ఎంత గౌరవం. ఆమెవంక పదిమంది జూస్తుంటే అదొక ఆనందం. అంతేగాని ఆమెను మోసగించటంలో ఎంత నికృష్టుడైపోయాడో తెలుస్తోంది. ఛీ...ఛీ" ఛీదరించుకున్నాడొకతను.

అప్పుడే లోపలికొచ్చిన లక్ష్మీకాంత్ కాంత రిజైన్ చేసిందని విని చాల బాధపడ్డాడు. "వారి బ్రతుకుదెరువెలా?" ఇదే ఆలోచనతో ఆ రోజంతా గడిపాడు.

కాంతను వెళ్ళి పలుకరించటానికి ఆ భార్యాభర్తలకు ధైర్యం చాలలేదు.

మరుసటిరోజే విజయ్ విశాఖపట్నం వెళ్తున్న సందర్భంగా పార్టీ ఏర్పాటుజేశారు. గంభీరంగా నిశ్శబ్దంగా పార్టీ అయిపోయింది. వారంరోజుల్లో అతనూ వెళ్ళిపోతాడు.

లక్ష్మీకాంత్‌కు స్నేహితులే కరువయ్యారు. యాంత్రికంగా అఫీస్‌కు వెళ్ళివస్తున్నాడు.

నాల్గురోజులుపోయాక స్వర్ణకు కాంత నించి లేఖ వచ్చింది.

"...ఇల్లు ఖాళీచేస్తున్నాము. నేను మళ్లీ మీకు రాస్తాను. అంతవరకు నన్ను కలుసుకోటానికి ప్రయత్నించ వదని ప్రతిమాలుతున్నాను. అమ్మ నేను మా పల్లెకెళ్ళాలని. తమ్ముని హాస్టల్లో జేర్పించాలని. ఆ కాస్త పొలం అమ్మితే. నాకు మరెక్కడైనా పనిదొరికేవరకు పద్దుకు పోవచ్చును... ఈ ఉద్యోగం గొప్ప పాఠం నేర్పింది.. స్వర్ణ కన్నీరు ఒత్తుకుని భర్త కోసం నిరీక్షిస్తూ కూచుంది.

అందరితో కలిసిమెలిసి తిరగమని తాను గాదూ చెప్పింది... కానీ ప్...ఇలా అవుతుందనుకుందా! తనకూ లక్ష్మీకాంత్‌కు ఇలాగే పెళ్ళిఅవుతా!

* * *

స్వర్ణ ప్రతిరోజు విధిగా పోస్టుకోసం నిరీక్షిస్తోంది.

కానీ కాంతనించి ఏ కబురూ లేదు.

## హేమ్ పెక్కియం

నీవన్నది నిజం నిజం
శ్రీ సన్నిధి స్థిరం స్థిరం
నవమాలిక సుమము కన్న
నవలామణి మనసు మిన్న
మార్తాండుని మెలుగు కన్న
మహిళామణి వెలుగు మిన్న
కాలయముని కరుణ కన్న
కాంతామణి చూపు మిన్న
ఫాలాక్షుని బలిమి కన్న
విశాలాక్షి వలపు మిన్న
నాగరాజు నీడ కన్న
నారీమణి జాడ మిన్న
దేవదేవు వంపు [illegible]
దేవేరీ పిలుపు మిన్న
నీ వన్నది నిజం నిజం
శ్రీ సన్నిధి స్థిరం స్థిరం

—కీర్తిప్రియ

# ఆటవస్తువు

పదిహేను రోజులు గడిచిపోయాయి.

హఠాత్తుగా లేఖ వచ్చింది.

ఆతృతతో తెరిచి చూచింది స్వర్ణ.

పొంతం చదివి ఆనందంతో ఉక్కిరిబిక్కిరైంది.

అది విజయ్ రాసిన లేఖ "... కాంతను నేను ప్రథమ వీక్షణంలోనే ప్రేమించాను .. కానీ నాలో ఏదో బలహీనత — కులాంతర వివాహానికి ఆమె అంగీకరిస్తుందో లేదో. ఒకసారి వారింటికెళ్ళి ఆమె తల్లిని చూచేను. నా అనుమానం దృఢమైంది అని పిధాల తగినవాడు అశోక్ వుండగా నేనెంత. అనుకుని ఆమెకు నా ప్రేమ విషయం అజ్ఞాతంగానే వుంచాను గానీ ఆమెను పిచ్చిగా, గాఢంగా ప్రేమించాను... కాంత ఇంటి కెళ్ళిందని ఆమె తమ్ముడు రఘునాథ్ చెబితే వెంటనే వెళ్ళాను. కాంతను ఒప్పించటానికి కష్టమైందిగానీ ఆమె తల్లిగారు వెంటనే అంగీకరించారు. మూడు రోజుల క్రితం విజయవాడలో రిజిస్టర్ మేరేజి చేసుకున్నాము. నిన్న అత్తగారితో సహా వచ్చాను. కాంత బహుశా మా ఆఫీసులో ఉద్యోగం చేయగలదు. రఘునాథ్ విద్య నిరాటంకంగా సాగిపోతుంది. కాంత మీకు తీరికగా రాస్తుంది .. లక్ష్మీకాంత్ గారూ. ఇప్పుడు నా కర్థమౌతుంది. శ్రీమతి స్వర్ణగార్ని మీరు వివాహం జేసుకున్నప్పుడు మీరు ఆనందపుటంచుల వరకు విహరించి తన్మయులైపోయారు. నేనుకూడా ఈ అనురాగబంధంతో తనివిదీర ఆనందిస్తున్నాను. మా వైవాహిక జీవితం నూరేళ్ళ పంటలా వర్ధిల్లాలని ఆశీర్వదించగల సహృదయులు మీరు .."

స్వర్ణ తృప్తిగా విశ్వసించింది. ఆమె హృదయం దూదిపింజలా తేలికపడింది.

మరి వారం రోజులకు భార్యకు శుభలేఖ అందించాడు — లక్ష్మీకాంత్.

అది అశోక్ పెండ్లి పత్రిక.

స్వర్ణ వధువుపేరు, తల్లిదండ్రులపేరు చూచి నిర్ఘాంతపోయింది. కాస్తాగి పగలబడి నవ్వింది.

"ఏం. అంత నవ్వొస్తోంది. ఆ పెళ్ళి పత్రికలో అంత హాస్యం లిఖించబడి వుందా?" కాఫీ త్రాగుతూ హాస్యంజేశాడు లక్ష్మీకాంత్.

"ఆ... అంతకన్నా ఎక్కువగానే వుంది. నెల్లూరులో మేం చదివే రోజుల్లో ఈ అమ్మాయి సుజాత పేరుప్రఖ్యాతులు గాంచింది లెండి. ఒట్టి ప్రేమలేఖలే కాదు. ఇష్టమొచ్చినట్లు తిరిగేది. పరాయివాళ్ళతో మాట్లాడేది. అందగత్తె కాకపోయినా ఓ మోస్తరుగా వుండేది. ఆమె కథ చెప్పాలంటే కొన్నిరోజులు పడుతుంది...... అంతేగాదు. అందరికన్నా ఓ మెట్టు పైకే వెళ్ళిందని చెప్పాలి... కాంతను ఏమేమో అన్నవాడు సుజాతను జేసుకుంటుంటే నవ్వురాక...! ఏమండీ! రాగానే అతడిముఖాన అడగాలి..."

లక్ష్మీకాంత్ గాభరాగా చూశాడు "అంతపని జేయకు. పాపం ఆ పిల్ల ఏమైపోతుంది!"

"ఊహు. చెప్పాలి. సుజాత ఎలాంటిదో విడమర్చి చెప్పాలి. కాంతకన్నా ఎంత తక్కువదో తెలాలి. సుజాత అఘ్రాణిత పుష్పమని చెబుతుంటే అతని ముఖంలో మారే రంగులను చూచి నవ్వాలనివుంది. అవును. అతడిలాగ మోసం చేయటమేగాక అఘ్రాణించి నలిపి పారవేసినవాళ్ళున్నారు. అటువంటి పుష్పం శిరోధార్యమైంది. ఇది వింటుంటే. అతని హృదయం అవమానానికి గురి అవుతుంటే తనివిదీర నవ్వాలనివుంది. స్త్రీ నిచులకన చేయవద్దు. ఆమె ఆటవస్తువుకాదు. విసిగిపోయి పారవేయటానికి. అన్నీ. అన్నీ చెప్పాలి ."

లక్ష్మీకాంత్ పెదిమలు హాసంతో వంపు దిరిగాయి.

"చాలా ఉద్రేకంతో మాట్లాడుతున్నావు. అందుకే చెబుతున్నాను. సుజాత ఆటవస్తువుకాదు. ఆమె ఒక స్త్రీ. అందుకే ఏమీ అనొద్దని చెబుతూవుంట"

స్వర్ణ మౌనంగా విన్నది. భర్త మాటలు హృదయంలో సోకినవై మెల్లగా నవ్వింది. "చెప్పనులెండి. కోపంతో అలా అన్నాను...." అంది. లక్ష్మీకాంత్ దీర్ఘంగా నిశ్వసించాడు." "కాంత అదృష్టవంతురాలు స్వర్ణా. ఇతడిచేతిలో పడలేదు"

స్వర్ణముఖం వికసిత పుష్పమైంది. "ఒక్క కాంత అదృష్టాన్ని చెబుతున్నారా. నేను కూడా అదృష్టవంతురాలినే" అంటూ లోపలికెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిన దిక్కుగా చూస్తూ ఆనంద పారవశ్యంతో కళ్ళు మూసుకుని కుర్చీలో వెనకగిల బడ్డాడు లక్ష్మీకాంత్.

●



అన్నా కెరీనా వేషంలో తాత్యానా సమోయిలోవా
అలెక్జీ వ్రోన్‌స్కీగా వాసిలీ లనోవాయ్

త్వరలో

శ్రీ నటరాజ రామకృష్ణగారి
'మా ఇంకో అమ్మకథ' ను
ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో ధారావాహికంగా ప్రచురిస్తామని తెలియచేయడానికి సంతోషిస్తున్నాము.

సంపాదకవర్గం
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
విజయవాడ - 2